కథ

# పుణ్యపురుషులు వేరయా...

కాంతం అన్నంత పని అయ్యింది. 'లెవెన్త్ అవర్ దాకా కూర్చొని వచ్చి హడావుడి చేస్తారు ఊపిరాడనీయకుండా' అని. ప్రైవేట్‌ఫర్మ్‌లో ఓ రెస్పాన్సిబుల్ పోస్ట్. వారం రోజులు సెలవు పెట్టామంటే పీకలదాకా పని వచ్చిపడుతుంది.

అంతా తెమల్చి బాస్‌కన్ని వివరాలు అందజేసి టైమ్ చూసుకొనే సరికి 7 దాటింది. అప్పటికే గడియారం వైపు నాల్గుసార్లు చూశాను, టైమ్ కోసం.

వాచి చూశానే గాని టైమ్ చూస్కోలేదు. అంతా హడావిడి. బాస్ వద్ద సెలవు తీసుకొని బయటపడేసరికి ఇంకో పదినిమిషాలు దాటాయి. ఇక మిగిలింది యాభై నిమిషాలు.

ఈ యాభైనిమిషాల్లో ఇంటికెళ్ళాలి, అదొక 20 మినిట్స్ రన్. తర్వాత ఇంటి నుంచి జెబిఎస్‌కెళ్ళాలి, ఆటో అయితే అదొక 15 మినిట్స్. మిగతా పదిహేను నిమిషాల్లో ఇంటి నుంచి ఆటో తేవడానికి బయలుదేరి ఆటో పట్టుకోటానికి సరిపోతాయి. అంటే పచ్చి మంచినీళ్ళు కూడా ముట్టకుండా, బట్టలేమీ మార్చుకోకుండా, ఒక్క నిముషం కూడా వృథాకాకుండా చకచకా వెళ్తే 8 గంటల బస్సు మాకందుతుంది. లేకపోతే ఐదు టికెట్ల రిజర్వేషన్ గోవింద. ఆ తర్వాత మళ్ళీ రిజర్వేషన్ ఎప్పటికి దొరుకుతుందో? అలోచిస్తూంటే మారుతి వేగం పెరుగుతూ పోతూంది.

బస్సు అడ్డం. రెడ్‌సిగ్నల్. ట్రాఫిక్ జామ్. టెన్షన్ పెరిగిపోతూ ఉంటే ముచ్చెమటలు పోసి ముడిపడ్డ నుదుటిరేఖల్లో యింకిపోతున్నాయి. మోటర్‌రేసింగ్ హీరోలా మానోవర్ చేస్తూ అనుకున్న టయానికే ఖచ్చితంగా 20 నిమిషాలకే ఇల్లు చేరాను. ఇదొక శుభశూచకం. అంటే 'ఆదిలో హంస పాదు' అంటాం. అలా జరగనందుకు మనస్సుకు ఊరట కల్గింది. 'ఇక ప్రయాణానికే ఆటంకం లేనట్లే' అనుకుంటూ రైట్‌టర్న్ తీసుకొని యింటిగేటు దగ్గర కారు ఆపాను.

ఖడేల్‌మంటూ ఓ మెరుప్పు. పెద్దమ్మాయి వచ్చి గేటు తెరిచింది. కారు పోర్టికోలో పార్క్ చేశాను. బయటికి వచ్చి ఆకాశం వైపు చూశాను. కారు మేఘాలు ఘనంగా ఘనీభవించిన సముద్రంలా వున్నాయి. సర్దుబాట్లేమన్న ఉంటే త్వరపడండన్నట్లు, కదిలిస్తే కుండపోతలా కురిసేట్టున్నాయి. ఓ క్షణం అన్నీ మరచి అటే చూస్తున్న నన్ను ''ఏమండీ! మనం ఈరోజే వెళ్తున్నామా?'' అన్న కాంతం కేక మళ్ళీ నాలో టెన్షన్ స్పీడ్ పెంచింది.

''అంతా రెడీయా? త్వరగా రోడ్డుమీదకు వెళ్ళి ఆటో తెస్తా. లగేజ్ అంతా బయట సర్ది యింటికి తాళం వెయ్'' అంటూ రెండడుగులు వడివడిగా వేసి గేటు దాటాను.

కాంతం గొడుగు తీసుకొని పరుగులాంటి నడకతో వస్తూ ''గొడుగు తీస్కెళ్ళండి. మీరు రోడ్డు మీదకు వెళ్ళే లోపే వర్షం మొదలయ్యేట్టు ఉంది'' అంటూ గొడుగు నా చేతిలో పెట్టింది.

కాంతం నా మీద ఈగను కూడా వాలనీయదంటే మీరు నమ్మండి. అందుకే కాంతం అంటే నేనూ పడి చస్తాను. 'మేడ్ ఫర్ యీచ్ అదర్' అనుకుంటూ రోడ్డెక్కాను.

చిటపట చినుకులు నా బట్టతల అదిరిపోయేటంత స్పీడులో ఒక్కొక్కటే మొదలై, జల్లై, గొడుగు తెరిచేలోగా ఏకధాటిగా కుండపోతగా మారి సెకండ్లలో రోడ్డు మీద నీళ్ళు ఆరంగుళాల మందం ఏరులా పరుగెడుతున్నాయి. ఉన్నట్లుండి స్ట్రీట్ లైట్లు చప్పున ఆరిపోయాయి. వరుణదేవుడు మేఘాల మధ్య అప్పుడప్పుడు తొంగి చూస్తున్నట్లు మిరుమిట్లు కొల్పేకాంతి, గొడుగును భుజం, మెడల మధ్య వత్తిపట్టి, రెండు చేతుల్తో పైకి లాగిపట్టుకొని ఒక్కొక్క అడుగే ముందుకు వేస్తూన్న నాకు ఆటో వేటకై కేటాయించిన పదిహేను నిమిషాలు తడబడుతున్న అడుగులు సరిచేసుకొనేందుకే సరిపోతున్నాయన్న ఆలోచన కదలగానే స్పీడు పెంచాను. షూస్ తడవనివ్వకుండా జాగ్రత్త పడుతూన్న వాడిలా పేంటు పైకెత్తి పట్టుకొన్న చేతులకు విముక్తి ప్రసాదించాను. ఫ్రీగా ఓ చేత్తో గొడుగు పట్టి, మెరుపుల మెహర్బానీతో ముందుకు సాగుతున్న నాకు ఓ మెరుపు మెరిసినట్లయింది. అది ఆకాశంలో మేఘాల మెరుపు కాదు. నా కళ్ళల్లో ఆశా మెరుపు! ఓ ఆటో వర్షంలో స్నానమాడ్తూ కన్పించింది. వెనక్కి నెట్టేస్తూన్న గాలిని ధిక్కరిస్తూ, మెదడు దిక్సూచిని వాడి వడి వడిగా అడుగులేస్తూ ఆటోను చేరాను.

గాఢాంధకారం. ఆటోలో ఎవరున్నారో నాకు కన్పించడం లేదు. నేనెవర్నో అవతలివాడికి తెలియడం లేదు. శబ్దం విని ఇంకేదో అనుకొని డిఫెండ్ చేసుకోటానికి జాడించి తన్నగలడన్న ఐడియా మనస్సులో మెదలగానే రెండడుగులు వెనక్కి వేసి ''ఆటో'' అంటూ అరిచాను.

''లేదు'' అంటూ జవాబు వచ్చింది.

''ఆటో ఉంది కదా'' అన్నాను.

''పనికిరాదు'' అన్నాడు.

''చెడిపోయిందా'' అన్నాను కంగారును ఆపుకుంటూ.

''లేదు''

''మరి?''

''తడిసిపోయింది, కూర్చోడానికి వీలులేకుండా'' అన్నాడు.

''ఫరవా లేదు, సర్దుకుంటాం'' అన్నాను.

''ఇంకో ఆటో చూస్కోండి'' అన్నాడు.

''కన్పిస్తే గదా'' అన్నాను.

''కన్పించేంత సేపు ఆగండి'' అన్నాడు.

''నాకు తొందరగా పోయేదుంది. టైం లేదు'' అన్నాను.

''కళ్ళు కన్పించని ఈ చీకట్లో, వర్షంలో గుడ్డి హెడ్‌లాంప్‌తో తొందరగా కాదుకదా నిదానంగా కూడా నడపలేను'' అన్నాడు.

''మాటల్లో టైం వేస్ట్ చెయ్యకు ప్లీజ్'' ప్రాధేయపడ్డాను.

''ఎక్కడికి'' అడిగాడు.

''జూబ్లీ బస్ డిపోకి'' జవాబిచ్చాను.

అప్పటిదాకా ఒకరి ముఖాలొకరు చూసుకోనేలేదు.

తళుక్కున ఓ మెరుపు మెరిసింది. అతని ముఖాన్ని నేను, నా ముఖాన్ని అతను అస్పష్టంగా చూడగల్గాము.

''మీ ముఖం చూస్తే ఆటో నడపాలనిపిస్తూంది. కాని..'' అంటూ ఆగిపోయాడు.

''ఏంటీ, త్వరగా చెప్పేయ్'' అన్నాను.

''60 రూపాయిలవుతుంది'' అన్నాడు.

''ఎన్నోసార్లు వెళ్లాను. పదిహేను రూపాయలకెక్కువ మీటర్ రాదు'' అన్నాను.

''సరే, మీటర్ మీద నడిపేవాణ్ణే చూసుకోండి'' ఖచ్చితంగా అన్నాడు.

''పోనీ వాతావరణం యిలా ఉన్నందుకు డబల్ తీస్కో'' అన్నాను.

''లగేజ్ ఉంటుంది కాబట్టి ఎలాగూ తీసుకుంటాను'' అన్నాడు.

**నీ దగ్గర చిల్లరుందేమో చూడు, త్వరగా, త్వరగా'' అంటూ తొందరపెట్టాను. కాంతం భద్రంగా దాచుకొన్న చిన్న లెదర్‌బేగ్‌ను అటు వైపు మళ్ళీ బయటకు తీసి కొన్ని నోట్లను నా చేతికి ఇచ్చింది. అందులోంచి, ఓ పది రూపాయల నోటు యాభై రూపాయల నోటుతో పాటు తీసి ఆటోవాడి చేతిలో పెట్టి మిగిలిన చిల్లర జేబులో వేస్కొని ''తొందరగా నడవండి, నడవండి'' అంటూ సూట్‌కేస్ పట్టుకొని పరుగులాంటి నడకతో, ఆటోవాణ్ణి ఇంత టైం వేస్ట్ చేసినందుకు మనస్సులోనే తిట్టుకుంటూ బస్ డిపోలోకి నడిచాను.**

''సరేబాబు! 60 రూపాయిలే యిస్తాను త్వరగా నడు'' అంటూ ఆటోలో కూర్చోబోయాను. అతను అగ్గిపుల్ల ముట్టించి నీళ్ళు తుడుచుకోటానికి సహాయ పడ్డాడు. ఆటో స్టార్ట్ చెయ్యబోతూ అన్నాడు. ''మొత్తం ముగ్గురే కదా'' అని.

నీళ్ళు నములుస్తూ ''పెద్దవాళ్ళు ముగ్గురే'' అన్నాను.

''అంటే'' ఆటో స్టార్ట్ చేయబోయినవాడల్లా స్టార్టర్‌ను వదిలేసి అన్నాడు.

''ఇద్దరు చిన్నపిల్లలు, రెండు సూట్‌కేసులు, ఓ చిన్న బ్యాగ్ మాత్రమే'' అన్నాను, మళ్ళీ లగేజ్ ఎంతుందని అడుగుతాడమోనని.

''మీకసలొక టాక్సీ కావాలి. నాతో కాదు'' అంటూ సిగరెట్టు ముట్టించాడు.


''బాబూ ఎలాగైనా సర్దుకొని దయ ఉంచి కాస్త బస్ డిపో చేర్పించు. ఈ వర్షంలో ఏదీ దొరకదు. వెదకేంత టైమూ లేదు. ప్లీజ్. ఇప్పటికే చాలా ఆలస్యం అయింది'' అంటూ ప్రాధేయపడ్డాను లోలోపలే తిట్టుకుంటూ.

''ఇంతలా బ్రతిమాల్తున్నారు కనుక వస్తున్నా. ఇలాంటప్పుడు రోడ్డు కన్పించి సావదు. ఎదురుగా ఏం వస్తుందో అర్థమైసావదు. పై నుంచి మీకు అర్థంటాయే'' అంటూ ఆటో స్టార్ట్ చేశాడు డ్రైవరు. హెడ్‌లాంప్ వెలుతురులో జలతారు తీగలకు మల్లే మెరిసిపోతూన్న వానజల్లును చీల్చుకుంటూ ముందుకు వెళ్తున్న ఆటో మరోలోకంలో బంగారు గుహల మధ్య దూసుకెళ్తూన్న అనుభూతిని కల్గిస్తూంది. అంతటి ఆతృతలో కూడా ఆహ్లాదాన్ని కల్గించిందా అనుభూతి.

కాస్త ముందుకు వంగి అన్నాను. 'రైటికి తీస్కో' అని. ఆటో స్లో అయి మలుపు తిరిగింది. మా అదృష్టానికే అన్నట్లు కరంట్ వచ్చింది. స్ట్రీట్ లైట్స్ వెలిగాయి. ''ఆ ఎదురుగా గేటు దగ్గర ఆపు'' అన్నాను. అప్పటికే కాంతం నెత్తిన పిల్లల రెయిన్ కోట్ వేసుకొని నా కోసం ఎదురు చూస్తూనే వుంది. వర్షం తగ్గకపోయినా కరెంట్ రావటంతో 'గుడ్డిలో మెల్ల మేలన్నట్లు' మనస్సెంతో తేలికైంది. ఆటోవాడు కాస్త ముందుకెళ్ళి ఆటో తిప్పుకొని వచ్చాడు. ఆటో అంతా నీళ్ళమయం అయి ఉంది. కాస్తంతనైనా పొడి చోటు లేదు. పాతబట్ట తెప్పించి కాస్త సీటు మీది తేమను అద్దాను. వీలైనంత మేరకు తడి తుడిచాను.

సీటు వెనుక స్లాట్‌లో ఓ సూట్‌కేస్ పెట్టాను. రెండోది డ్రైవరు తన పక్కన ఇరికించాడు. ముగ్గురం కూర్చున్నాక ఇద్దరు పిల్లల్ని మా వొళ్ళో కూర్చోబెట్టుకున్నాం. కాంతం ఆ చివర, ఈ చివర నేనూ కూర్చున్నాం. బట్టలు ఎక్కువ తడవకుండా రెయిన్ కోట్‌ను కాళ్ళమీద కప్పుకున్నాం.

ఆటో గల్లీలు దాటి మెయిన్‌రోడ్డు మీదకొచ్చి కాస్త స్పీడందుకుంది. కాంతం నా ప్రక్కకు వంగి ''మీతో ప్రయాణం ఎప్పుడూ యింతే. మీవాళ్ళ పనులన్నీ టయిం గాని టయింలో జరుగుతాయి'' అసహనాన్ని ఆపుకోలేక నా చెవులో ఊదింది. చిరాకుతో అలా అన్నదే కాని అలా అనటం ఆమె తత్త్వం కాదు. అందుకే చీకట్లో కన్పించకపోయినా ఓ చిరునవ్వు చిందించాను. మళ్ళీ తనే అంది. ''టయానికి చేరుస్తాడా? గేటు దగ్గర ఆగాక కూడా ఏదో గొణుక్కుంటున్నాడు వీడు.'' డ్రైవర్‌వైపు చూపుతూ అంది.




''కాంతం! ఏం అనకు. వాడు వింటే యిక్కడే ఆపేస్తాడు. ముందే తల బిరుసోడు'' మెల్లిగా అన్నాను.

''ఎంతడిగాడేంటి?'' అనుకున్నదానికంటే అర్ధరూపాయి ఎక్కువ ఖర్చైనా బాధపడే రకం కాంతం.

''ఎక్కువే అడిగాడు. గత్యంతరం లేదు'' అన్నాను.

''ముదనష్టపోడు. అవకాశాన్ని ఆసరా చేసుకొని మన సొమ్ముతిని వాడేం బాగుపడ్తాడు. వాడి మొహం చూస్తేనే తెలుస్తుంది. కిరాతకుడని. వీడే దొరికాడా మీకు'' నెత్తిన మొట్టుతుందేమోననుకున్నాను.

''ఇంకొకడైనా అంతే. దేవతలు దిగొచ్చి ఆటోలు నడుపుతున్నారనుకున్నావా? అయినా యిప్పుడెందుకా గొడవ. ఊర్కో. ఇప్పటికే ఐదుగురు ప్యాసింజర్లని ఏడుస్తున్నాడు. పైగా వర్షం. అందులోనూ అర్జన్సీ. వాడి స్థానంలో మనమున్నా అంతే'' కాంతం నోరు కట్టేయాలని చకచకా చెప్పాను.

ఎస్సారె

''దిగాక ఒక్క సామాను ముట్టడేమో చూడండి. అంత తీసుకున్నా సామాన్లు తీస్తుంటే మహారాజులా నడుంమీద చేతులేసి నిలబడ్తాడు'' ఎంత ఎక్కువ తీసుకున్నాడో అని కాంతం మనసులో కల కల.

''సర్లే! నీ సామాను తీయటం అతని పని కాదు. ఆటో నడిపి గమ్యానికి చేర్చేందుకే మనం డబ్బు యిస్తున్నాం కాస్త ఓపిక పట్టు'' అంటూ ముందుకు చూశాను.

జూబ్లీ బస్ డిపో. టయిం చూడటానికి ప్రయత్నించాను. గడియారం డయిల్ మాత్రం తెల్లగా కన్పిస్తుంది. ఆటో మలుపు తిరిగి మెయిన్‌రోడ్‌ను దాటి బస్ డిపోలోకి పరుగుతీసింది. ముందుకు వంగి 'ఇంకాస్త ముందుకు తీసుకెళ్ళి మెట్ల దగ్గర ఆపు' అన్నాను ఆటో డ్రయివర్‌తో. ఆటో మెట్ల దగ్గర ఆగింది.

ముందు నెమ్మదిగా నేను దిగి పిల్లల్ని దించాను. తర్వాత ఒక్కొక్క సూట్‌కేసు దించాను. కాంతం అన్నట్లు వాడు ఒక్క సామాను కూడా ముట్టుకోలేదు. అలాగే రెండు చేతులు కట్టుకొని చూస్తూ నిల్చున్నాడు. పాంటు జేబులో చెయ్యి వేసి పర్స్ తీశాను. అన్నీ వంద రూపాయిల నోట్లే.

చిల్లర లేదు. ఒక నోటు ఆటో డ్రైవర్‌కి యిచ్చాను. ఆటో డ్రైవర్ తన జేబులో నుంచి నోట్లను తీసి చూశాడు. అతని దగ్గర నలభై రూపాయల చిల్లర లేదు.

''చిల్లర లేదు'' అన్నాడు.

''నా బస్సుకు టైం అయిపోతుంది. నన్నేం చెయ్యమంటావు. నీ దగ్గర యాభై రూపాయల నోటు వుంది గదా యిచ్చెయ్'' అన్నాను.

''మీరు మాట్లాడింది 60 రూపాయలు'' అన్నాడు.

''నిజమే కానీ చిల్లరలేకుంటే ఏం చేయమంటావ్'' అన్నాను కాస్త గొంతు పెంచి.

''నాకేం తెలియదు. నాకు 60 రూపాయలు కావాలి'' ఖచ్చితంగా అన్నాడు.

''ఏం ఒక పది రూపాయలు తక్కువైతే సర్దుకోలేవా. ఆ మాత్రం మానవత్వం ఉండొద్దూ'' అన్నాను బస్సువెళ్ళిపోతుందేమోనన్న ఆతృతతో పెరిగిన చిరాకుతో.

''మానవత్వం ఉండబట్టే ఇంత వర్షంలోను ఇక్కడదాక చేర్చాను. మీ కోసం తడిసి ముద్దైనాను. నాకేదన్న రోగమొస్తే డాక్టర్‌కి వందలివ్వాల్సి వస్తుంది. మీరొచ్చిసాయపడ్తారా. మానవత్వం మీకుండొద్దా. చిల్లరలేదు, సరే వంద రూపాయలుంచుకో అని మీరు కోపంతోనైనా సరే అనగల్గి ఉంటే నేను ఆ యాభైతోనే తృప్తిగా సరిపెట్టుకొనే వాడ్ని. నేనేదో దోచేస్తున్నట్టు మీరు ఫీలైపోతుంటే నేనెందుకు తగ్గాలి'' అంటూ ఆటో డ్రైవర్ వాదిస్తుంటే బస్సెళ్ళిపోతుందన్న టెన్షన్‌తో కాంతం వైపు మళ్ళి,

''నీ దగ్గర చిల్లరుందేమో చూడు, త్వరగా, త్వరగా'' అంటూ తొందరపెట్టాను. కాంతం భద్రంగా దాచుకొన్న చిన్న లెదర్‌బేగ్‌ను అటు వైపు మళ్ళి బయటకు తీసి కొన్ని నోట్లను నా చేతికి ఇచ్చింది. అందులోంచి, ఓ పది రూపాయల నోటు యాభై రూపాయల నోటుతో పాటు తీసి ఆటో వాడి చేతిలో పెట్టి మిగిలిన చిల్లర జేబులో వేస్కొని ''తొందరగా నడవండి, నడవండి'' అంటూ సూట్‌కేస్ పట్టుకొని పరుగులాంటి నడకతో, ఆటోవాణ్ణి ఇంత టైం వేస్ట్ చేసినందుకు మనస్సులోనే తిట్టుకుంటూ బస్ డిపోలోకి నడిచాను.

మా వాళ్ళంతా నన్ను అనుసరించారు. సరిగ్గా ప్లాట్‌ఫామ్‌ను చేరేటప్పటికి బస్సు బయలుదేరడానికి రెడీగా వుంది. బ్రతుకు జీవుడా అంటూ బలం పుంజుకొని వేగాన్ని రెట్టించాను. అప్పుడే కండక్టర్ డోర్ బంద్ చేశాడు. బస్సు స్టార్ట్ అయ్యింది. నా గుండె వేగం పెరిగింది. 'స్టాప్ స్టాప్' అంటూ చెయ్యెత్తి అరిచాను. కండక్టరు ఇటు చూడనే లేదు. బస్సు ప్లాట్‌ఫారమ్ నుంచి కాస్త వెనక్కి వెళ్ళింది. ఇంతదాకా వచ్చి బస్సు మిస్సయ్‌పోతుందనే భయం ఆవహించి 'స్టాప్' అంటూ గట్టిగా అరిచాను. ఆ బస్సుకు దగ్గర నిల్చొని ఉన్న ఓ వ్యక్తి నా ఆతృతను, ఆరాటాన్ని చూశాడు. రెండడుగులు పరుగునవెళ్ళి స్పీడందుకోబోతున్న బస్సు వెనక చేత్తో డబ డబా వాయించాడు. కండక్టర్ తొంగి చూశాడు. ప్యాసింజర్స్ వస్తున్నారన్నట్లు అతను సైగల్తో కండక్టర్‌కి మా వైపు చూపాడు. బస్సు ఆగింది. రొప్పుకొంటూ సూట్‌కేస్ ఈడ్చుకొంటూ ముందుకు కదిలాను. అది చూస్తూ కూడా 'తొందరగా రండి' అంటూ కండక్టర్ మా ఆతృతను రెట్టిస్తున్నాడు.

జీవితంలో మళ్లీ ఎప్పుడిలా 'టైట్ షెడ్యూల్స్‌తో ప్రయాణం చెయ్యనురా భగవంతుడా' అనుకొంటూ ముందుకు కదుల్తున్న నాకు 'సార్ సార్' అన్న గొంతు విన్పించింది. అదే గొంతు. ఏమాత్రం మెత్తదనం లేని కరుకుగొంతు. నిస్సందేహంగా అది ఆటో డ్రైవర్ గొంతు.

పట్టించుకోకుండానే ముందుకు సాగాను. ఇంకొకటి పట్టించుకునేందుకు మనస్సుకు, శరీరానికి అంత టైం ఎక్కడుంది. ఇప్పుడు నా ఎనర్జంతా ఆ బస్సు ఎక్కే లక్ష్యానికే అంకితమైపోయింది. మళ్ళీ 'సార్ సార్' అన్న గొంతు మరింత స్పష్టంగా మరీ దగ్గరగా నా నడకకు సరైన స్పీడులో విన్పించింది. వినీ విననట్లు నా లక్ష్యంవైపుసాగాను. కండక్టర్ డోర్ తెరిచాడు, సూట్‌కేస్ లోపల మెట్ల ముందుంచి ఎక్కబోయాను. మెట్ల ప్రక్కన కూర్చొని ఉన్న పాసెంజరు నా పాట్లను గమనించాడేమో, సూట్‌కేస్ పైకి లాగి పక్కన పెట్టాడు. వేరే సూట్‌కేస్ కోసం వెనక్కి దిరిగాను. అదే ఆటో డ్రైవర్. తడిసి తడిసి ముద్దై ఉన్నాడు. వానకు తడిసి అతని నెత్తి గుడిసె కప్పులా తయారైంది. వెంట్రుకల చివర నుంచి నీటి చుక్కలు చూరునుంచి కారే చినుకుల చివరి బిందువుల్లా అతని ముఖం మీదకుజారి చిందరవందరగా పెరిగి ఉన్న అతని చిన్న గడ్డంలోకి యింకుతున్నాయి. తడిచేతుల్తోనే ఓసారి ముఖాన్ని పిండుకుంటూ నావైపు తదేకంగా చూస్తూ నిల్చున్నాడతను. నేను పిల్లలందర్నీ ఒక్కొక్కర్నే బస్సులో ఎక్కించే ప్రయత్నంలో ఉన్నాను. ఆ పనిచేస్తూనే ''మరేం రోగం వీడికి. ఈసారి నోటు చినిగిందనే, ఇంకేదనో ప్రాబ్లమ్ చేశాడో చెంప మీద ఒకటి చరచి మరీ బస్సెక్కుతాను'' అని మనసులోనే అనుకొంటూ ''త్వరగా ఎక్కు'' అంటూ కాంతం వీపు మీద చెయ్యి వేసి మెల్లిగా ముందుకునెట్టాను. అప్పటిదాకా మెదలకుండా ఓపికతో నావైపు చూస్తూ నిల్చున్న ఆటో డ్రైవర్ 'సార్' అంటూ మళ్ళీ పిల్చాడు.

ఆ పిలుపు నాలో రక్తాన్ని నరనరాల్లోకి కుప్పించినట్లయింది. కోపంతో కదులుతూన్న పెదాలను అదిమిపట్టి ముందుకు చూశాను. ఆటోవాడి చేతిలో చిన్న లెదర్ పాకెట్.

''ఇది మీదేనా'' అంటూ చేత్తో పట్టుకొని చూపుతూ అడిగాడు.

కాంతం బస్సెక్కుతున్నదల్లా వెనక్కి తిరిగి చూసింది. ''అమ్మో'' అంటూ అప్రయత్నంగా అరిచింది. ''ఇది మాదే'' అంది సరాసరి అతని చేతిలోంచి లాక్కొంటూ.

నా కోపమంతా ఒక్క క్షణంలో నీళ్ళు గుమ్మరించిన పొయ్యిలా ఆరిపోయింది. ఏం మాట్లాడాలో అర్థం కాలేదు.

''మీరు వెళ్ళాక వెనక సీట్లో కూర్చుందామనుకొని సీటు తుడిచాను. ఇది నా చేతికి తాకింది చూశాను. ఇది మీదే అయి వుంటుందనిపించింది. బస్సు పోతుందేమోనని పరుగెత్తి వచ్చాను. మీ పర్సు మీకందింది. సంతోషం. తెరిచి చూస్కోండి'' అన్నాడు నిల్చున్న నన్ను చూసి.

కాంతం జిప్ తెరవబోయింది అన్నీ ఉన్నాయో లేదో చూస్కోడానికి. తేరుకొని వెంటనే నేను కాంతం చెయ్యి పట్టుకొన్నాను. ''లేదు కాంతం అలా చేసి మనం ఇతని నిజాయితీని శంకించి అతన్ని అవమానిస్తున్నాం. అలా చేసేవాడైతే యింతలా ఆయాస పడ్తూ వచ్చి దాన్ని తిరిగి ఇచ్చేవాడా?'' అంటూ ఆటో డ్రైవర్ వైపు తిరిగి ''నిన్నపార్థం చేసుకున్నాను. నువ్వు నాతో అలా కఠినంగా ప్రవర్తించి ఉండకపోతే నిజంగానే నీకు కష్టఫలితం దొరికి ఉండేది కాదు. అలా బిహేవ్ చెయ్యటం నీకు వృత్తి నేర్పిన విద్య. పది రూపాయలు వదలనందుకు నీలో మానవత్వం లేదనుకున్న నేను, నువు తడిసి ముద్దై, దారిలో ఎదురయ్యే ప్రమాదాలను సహితం లెక్కించక, మాకోసం ఎంతో వేగంగా నడిపి నీవు చేసిన మేలుకు కాస్తయినా గుర్తింపునివ్వలేదు. మనస్ఫూర్తిగా నీకు వంద రూపాయిలిచ్చి ఉండొచ్చు. నేనలా చెయ్యలేదు. పైగా నీలో మానవత్వం లేదని తిట్టుకున్నాను. కాని నువ్వు చేతికందిన బంగారు మూటను తృణీకరించి, మా సొమ్ము మాకు చేర్చేందుకు తాపత్రయపడ్డావు. అసలు మానవత్వం అంటే ఏమిటో నాకు నేర్పావు. వృత్తిధర్మం, మానవత్వం వేర్వేరు అని నిరూపించావు. నీవు యిచ్చిన ఆ పర్స్‌లో కనీసం యాభై వేల నగలున్నాయి. అవి తెచ్చి ఇచ్చినందుకు ఓ వంద రూపాయలు పారితోషికంగా యిచ్చి నిన్ను కించపరుచలేను. నీకివే నా జోహార్లు'' అంటూ చేతులెత్తాను.

అమితానందంతో విప్పారిన ముఖంతో, తృప్తిగా మెరుస్తూన్న కళ్ళతో, అతను నాతో కరచాలనం చేసి చకచకా వెళ్ళిపోతూంటే కండక్టర్ 'గర్జించే' దాకా అటే చూస్తుండిపోయాను.

